Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

9440662699

రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపీ రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అది సరైన పద్ధతి కానే కాదు - పి. హుస్సేన్ ఖాన్, యమ్.యస్.సి, ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu.com
9440662699

అమరావతి, సంపుట(Vol) : 6 సంచిక (Issue): 24, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) బుధవారం, 17-07-2024

9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# ప్రజాస్వామ్యానికి గంతలు కట్టి మరీ.. అంతా కొట్టేశారు

**సహజవనరులను సర్వం దోచేశారు**

**గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో సహజవనరులను సర్వం దోచేశారు**

**ప్రభుత్వ టెర్రరిజంతో భూములు, గనులు, ఎర్రచందనం మింగేశారు**
**ఇప్పటి వరకు ఉన్న లెక్కల ప్రకారమే రూ.35 వేల కోట్ల విలువైన 1.75 లక్షల ఎకరాలు కబ్జా**
**సహజ వనరులు, ప్రజలు, ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న ఏ ఒక్కరినీ వదలం**
**భూ రీసర్వే పేరుతో పాసుపుస్తకాలు, సరిహద్దు రాళ్లపై బొమ్మలకు రూ.653 కోట్లు తగలేశారు**

**గత ప్రభుత్వం చేపట్టిన భూముల రీ సర్వేను నిలిపేస్తున్నాం**

**ఫారెస్ట్ సిబ్బంది, నిఘాను తగ్గించి ఎర్రచందనం కొల్లగొట్టారు**

**యజమానులను బెదిరించి క్వారీలను లాక్కున్నారు**

**ప్రజలు, బాధితులు ధైర్యంగా వచ్చి గత ప్రభుత్వ భూదోపిడీ, ఆగడాలపై ఫిర్యాదులు చేయండి.**

**నాటి ప్రభుత్వ భూదోపిడీ, అక్రమాలు, కబ్జాలపై ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు**

**అడ్డులేని దోపిడీ కోసమే మైనింగ్ శాఖ మంత్రికే అటవీ శాఖను కేటాయింపు**
**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**
**గత ప్రభుత్వంలో జరిగిన సహజవనరుల దోపిడీపై శ్వేతపత్రం విడుదల చేసిన సీఎం**

అమరావతి: రాష్ట్రంలోని అన్ని రకాల సహజ వనరులను గత వైసీపీ ప్రభుత్వం సర్వం దోచేసిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వ ఉగ్రవాద చర్యలతో ఇష్టానుసారంగా భూములు, గనులు, ఎర్రచందనం, అటవీ సంపదనంతా దోచేశారని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోపిడీకి పాల్పడ్డ ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. వెలగపూడి సచివాలయంలో సోమవారం సహజ వనరుల దోపిడీపై సీఎం శ్వేతపత్రం విడుదల చేశారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...."గత ప్రభుత్వం పంచ భూతాలను సైతం మింగేసింది. రాష్ట్రంలో పెద్ద ఎత్తున భూ కుంభకోణ జరిగింది. ఖనిజ సంపద, అడవులను ఇష్టానుసారంగా ధ్వంసం చేశారు. మాకు అందిన రికార్డుల ప్రకారం కంటే ఎక్కువగానే దోపిడీ జరిగింది. ఆర్థిక ఉగ్రవాదులందారూ వినూత్నంగా దోపిడీ పంథాను ఎన్నుకున్నారు. విశాఖ, ఒంగోలు, చిత్తూరు, తిరుపతిలో జరిగిన సహజవనరుల దోపిడీ ఒక కేస్ స్టడీ. ఇళ్ల స్థలాల పేరుతో ఇష్టానుసారంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ముందుగానే భూములు గుర్తించి వాటిని తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటికి రెండింతలు ధర నిర్ణయించుకుని ప్రభుత్వానికి విక్రయించారు. 26 జిల్లాల్లో వైసీపీ కార్యాలయాలకు స్థలాలు కేటాయించుకుని ప్యాలెస్ లు కట్టుకున్నారు. ఐదేళ్ల పాటు ప్రజాస్వామ్యానికి గంతలు కట్టారు. అసైన్డ్ భూములను ఇష్టా రీతిని అనర్హులకు కేటాయించుకున్నారు. భూ సర్వే పేరుతో భూముల సరిహద్దులను మార్చారు. వైసీపీ భూ దోపిడీకి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం పరాకాష్ట...భూమ్మీద హక్కులు లేకుండా చేయడానికి ఈ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు.

విశాఖపట్నంలో కబ్జాలు...భూ దందాలు
విశాఖలో రామానాయుడు స్టుడియోకు ఇచ్చిన భూమిని అక్రమంగా రెసిడెన్షియల్ క్లాసిఫికేషన్ చేసి వాటా కొట్టేయాలని చూశారు..ప్రస్తుతం ఆ వివాదం సుప్రీం కోర్టులో ఉంది. విశాఖలో రామానాయుడు స్టుడియోకు నేనే గతంలో భూమలు ఇచ్చాను. హైదరాబాద్ తర్వాత విశాఖ షూటింగ్ లకు అనుకూలంగా ఉంటుందని కేటాయించాం. 12.51 ఎకరాల హయగ్రీవ భూముల్ని ఓల్డేజ్ హోం కు ఇస్తే దాన్ని విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కొట్టేయాలని చూశారు. శారదాపీటానికి ఎకరాల రూ.లక్షకే 15 ఎకరాలు అందించారు. షాఫీ హియరింగ్ క్యారీకి ఒక్కో ఎకరా రూ.15 కోట్లు విలువ చేసే భూమిని ఉచితంగా ఇచ్చారు. ప్రభుత్వ భూములను సొంత సొమ్ములా దానంగా ఇచ్చారు. దసపల్లా భూముల్లో కూడా అక్రమంగా అపార్ట్ మెంట్లు నిర్మించారు. మాజీ ఎంపీ ఎంవీవీ ఎన్.కే హౌసింగ్ కంపెనీకి 10.57 ఎకరాలు కేటాయించి 0.96 శాతం వాటా లబ్ధిదారులకు ఇచ్చారు. ఎంవీవీ బిల్డింగ్స్ అనుమతి ఇచ్చి రూ.65 కోట్ల విలువ చేసే టీడీఆర్ బాండ్లను జారీ చేసి కుంభకోణానికి పాల్పడ్డారు.

ఒంగోలు, తిరుపతిలో కోట్లు విలువ చేసే భూములు అన్యాక్రాంతం
ఒంగోలులో రూ.101 కోట్లు విలువ చేసే ఆస్తులను కొట్టేశారు. ప్రభుత్వ, ఖాళీ భూములకు తప్పుడు పత్రాలు సృష్టించి కాజేశారు. ఈ దందాలో 77 మంది నిందితులు తేలారు. భూముల్లో వైసీపీ జండా పెట్టేసి కాజేశారు. తిరుపతిలో మరో విచిత్రమైన పరిస్థితి ఉంది. ఆఖరికి మఠం భూములను కూడా దోచేశారు. తిరుచానారులో 4.5 ఎకరాలు, మంగళంలో 27.14 ఎకరాలు, దామినీడులో 3.32 ఎకరాలు, చిగురువాడలో 1.33 ఎకరాలు, సూరప్పకసంలో 12.69 ఎకరాలు, కోటమంగళంలో 15.28 ఎకరాలు, దుర్గసముద్రంలో 7.98 ఎకరాల చొప్పున ఇలా...కాలువ, ప్రభుత్వ భూములు కొట్టేశారు. కాలువ పోరంబోకు, కుంట పోరంబోకు, ల్యాండ్ సీలింగ్ భూములను కూడా వదలకుండా దోచేశారు. చిత్తూరు జిల్లాలో 982 ఎకరాలు కొట్టేశారు. 22 ఏ జాబితా నుండి తొలగించి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

ఇళ్ల పట్టాల పేరుతో 10 వేల ఎకరాల అసైన్డ్ భూములకు ఎసరు
ఇళ్ల పట్టాల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన 10 వేల ఎకరాలు బలవంతంగా లాక్కున్నారు. పేదలకు పెత్తందారులు అంటూ చెప్పిన పెద్ద మనుషుల పేదల భూములు కొట్టి వారి పొట్ట గొట్టారు. అసైన్డ్ భూమి ఒకసారి కేటాయించాక వారి నుండి తిరిగి తీసుకోవాలంటే పరిహారం ఇవ్వాల్సి ఉంది. కానీ బలవంతంగా లాక్కున్నారు. ఆవ భూముల్లో కూడా దోపిడీ జరిగింది. అవి ఇంటి స్థలాలకు పనికిరావని తెలిసినా కేటాయించారు. లెవలింగ్ పేరుతోనూ దోచుకున్నారు. ఇళ్ల స్థలాలకు గుడివాడలో 256 ఎకరాలను రూ.185 కోట్లకు కొనుగోలు చేశారు. కేసరపల్లిలో 73 ఎకరాలను రూ.51 కోట్లకు కొనుగోలు చేశారు. ఉన్న మార్కెట్ రేటు కంటే 5 రెట్లు ఎక్కువ ఇచ్చారు. వర్షాల సమయంలో సీ కోస్ట్ లో మ్యాంగ్రోవ్ ఉపయోగపడుతుంది...వాటిని కూడా ధ్వంసం చేయాలని చూశారు. వైసీపీ కార్యాలయాలకు భూములు కేటాయించడం కోసం జీవో నెంబర్ 340 తీసుకొచ్చారు. దీని ద్వారా 2 ఎకరాల చొప్పున 33 ఏళ్లకు లీజుకు ఇచ్చారు. రాష్ట్రం మొత్తంగా రూ.300 కోట్ల విలువ చేసే 40.78 ఎకరాల భూమిని వైసీపీ పార్టీ కార్యాలయాలకు అప్పనంగా కేటాయించుకున్నారు. కనీసం అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారు. తాడేపల్లిలో ఇరిగేషన్ భూమిలో అనుమతి లేకుండా నిర్మించారు. అక్రమంగా పార్టీ కార్యాలయాల నిర్మాణం చేపడుతున్నారంటే బెదిరిస్తారు...రౌడీయిజం చేస్తారు.

అనర్హులకు అప్పనంగా 8,086 ఎకరాలు
రాష్ట్రంలో పేదలకు చెందాల్సిన 8,086 ఎకరాల భూమిని అనర్హులకు అప్పనంగా రాయించేసుకున్నారు. కడప జిల్లాలో 3,357 మందికి 5796 ఎకరాలు, కర్నూలు జిల్లాలో 856 మందికి 1,145 ఎకరాలు, అనంతపురం జిల్లాలో 3,471 మందికి 5,554 ఎకరాలు, అన్నమయ్య జిల్లాలో 84 మందికి 103.15 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 318 మందికి 483 ఎకరాలు..ఇలా మొత్తంగా 8,086 ఎకరాలను కేటాయించుకున్నారు. దీని విలువ రూ.13 వందల కోట్లు ఉంటుంది. అసైన్డ్ ల్యాండ్ అంటేనే పేదలకు రక్షణగా ఉంటుంది...ఒకరు రాసుకున్నా...రాయించుకున్నా చెల్లదు. కానీ పెద్ద ఎత్తున అసైన్డ్ భూములు తక్కువ ధరకు కొనుగోలు చేశారు. అధికారులను బెదిరించి ఫ్రీ హోల్డ్ చేశారు. ఇలాంటి భూములను పట్టాలు చేసుకున్న వారు జైలుకు వెళతారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇడుపులపాయలో జరిగిన 600 ఎకరాల భూ దోపిడీపై నాడు సర్వేలు తీయించాం...దాన్ని అసెంబ్లీలో పెట్టాక నాకు తెలియదు..మా నాన్న సమయంలో తెలియక జరిగింది..ప్రభుత్వానికి అప్పగిస్తున్నాం అని నాడు అసెంబ్లీలో చెప్పారు.

భూ రీసర్వే పేరుతో పాసుపుస్తకాలు, సరిహద్దు రాళ్లపై బొమ్మలకు రూ.653 కోట్లు తగలేశారు
శాశ్వత భూ రక్ష చట్టం అని పెట్టి దానిపైన ప్రభుత్వ రాజముద్ర లేకుండా జగన్ ఫోటో వేసుకున్నారు. ఇదంతా మనిషి అహంభావం...ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని అనుకున్నారు. రూ.13 కోట్లు ఖర్చు పెట్టి పట్టాదారు పుస్తకాలపై ఫోటోలు వేసుకున్నారు. ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేశారు. వైఎస్ఆర్ భూరక్ష పేరుతో సర్వే చేసి రాళ్లపైన బొమ్మలు వేసుకున్నాడు. ఎవడన్నా చనిపోయినా తర్వాత బొమ్మలు వేసుకుంటారు..బతికుండానే బొమ్మలు వేసుకున్నాడని చాలా మంది అన్నారు. ఆ గ్రానైట్ రాళ్ల కొనుగోలుకు రూ.640 కోట్లు ఖర్చు పెట్టారు. ఇది పిచ్చా...మదమా...అహంకారమా? ప్రజాధనానికి రక్షణగా ఉండాలి కానీ...తగలబెట్టకూడదు.

వైసీపీ నేతలు లాక్కున్న భూములు బాధితులకు అప్పగిస్తాం
అధికారంలో దిగిపోయే నాటికి పెద్ద స్కెచ్ వేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి నీతి ఆయోగ్ ఆదేశాలతో తెచ్చామని చెప్పారు. దేశంలో ఎక్కడా ఇలాంటి చట్టం లేదు. ప్రైవేట్ వ్యక్తులను కూడా టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా నియమించుకోవచ్చని చట్టంలో పెట్టారు. అందుకే ఈ చట్టాన్ని రద్దు చేశాం. ఇప్పటి వరకు లేవనెత్తిన వాటి ప్రకారం విశాఖలో రూ.4,469 కోట్లు, ప్రకాశంలో రూ.101 కోట్లు, తిరుపతిలో రూ.270 కోట్లు, ఇళ్ల స్థలాల్లో రూ.2,850 కోట్లు, వైసీపీ కార్యాలయానికి ఇచ్చిన వాటిల్లో రూ.300 కోట్లు, అనర్హులకు అప్పగించిన వాటిలో రూ.13 వందల కోట్లు, అసైన్డ్ ల్యాండ్స్ ఫ్రెష్ హోల్డ్ తో రూ.14,831 కోట్లు, ఫ్రీహోల్డ్ చేసి అక్రమంగా పొందినవి రూ.6,189 కోట్లు, అక్రమంగా షరతగల్లా పట్టా భూములుగా మార్చిన దాంట్లో రూ.1002 కోట్లు, ఇనామ్ భూములను సర్వీస్ భూములుగా మార్చి రూ.4,165 కోట్లు కోట్లు విలువ చేస్తాయి. వీటి మొత్తం విలువ రూ.35,576



కోట్లుగా ఉంటుంది. బలవంతంగా లాక్కున్నా, ల్యాండ్ టైటిలింగ్ ద్వారా తీసుకున్నా, పేర్లు మార్చి తీసుకున్నా ఎవరైనా వచ్చి ఫిర్యాదు చేస్తే బాధితులకు తిరిగి ఇచ్చేస్తాం. తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తాం...మళ్లీ చేయాలంటే భయపడేలా చేస్తాం. గుంటూరులో రంగనాయకమ్మ ఆస్తులను కొట్టేశారు. అవసరమైతే పది రూపాయలు ఖర్చు పెట్టైనా సరే గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు లాక్కున్న భూములను తిరిగి బాధితులకు అప్పగిస్తాం.

గుజరాత్ తరహాలో రాష్ట్రంలో ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్
ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ చట్టం తీసుకొస్తాం...ఇప్పటికే ఇది 2020లో గుజరాత్ లో ఉంది. ఈ యాక్ట్ ప్రకారం ఎవరైనా భూమిని కబ్జా చేస్తే ఆ భూమి వారిదని వారే నిరూపించుకోవాలి. రాష్ట్రంలోని భూగర్భ ఖనిజ సంపదనంతా దోచేశారు. ఇసుక అక్రమాల్లో రూ.7 వేల కోట్లు దోచేశారు. సీనరేజ్ లో రూ.వెయ్యి కోట్లు దోచేశారు. మైనింగ్ క్వారీ లీజు దారులను బెదిరించి, ఫైన్లు వేసి లాక్కున్నారు. బెదిరింపులకు భయపడకపోతే ఇష్టానుసారంగా ఫైన్లువేశారు.. దీంతో భరించలేక క్వారీలను వదిలిపెట్టి పోయారు. అటవీ భూముల్లో కూడా మైనింగ్ కు పాల్పడ్డారు. సుమారు రాష్ట్రంలో రూ.19 వేల కోట్ల విలువైన సహజ వనరులను దోచేశారు.

ఇసుక దోపిడీకి అదుపే లేదు
ఐదేళ్ల పాటు ఇసుక తవ్వకాల్లో డాక్యుమెంట్లు లేకుండా చేశారు. కీ రెగ్యులేషన్ ను అతిక్రమించారు. మినరల్ రెవెన్యూలో రూ.9,750 కోట్లు ప్రభుత్వానికి నష్టం వచ్చింది. 2014-19మధ్య ఉచితంగా ఇసుక అందించాం. నిర్మాణ రంగం బాగా నడిచింది. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక నూతన ఇసుక పాలసీ వల్ల ప్రియం చేసింది 130 మంది కార్మికులు పనుల్లేక చనిపోయారు. జేపీ వెంచర్స్ ను తెచ్చారు. ఇష్టానుసారంగా వైసీపీ వాళ్లు కూడా ఎక్కడికక్కడ తవ్వేశారు. జీఎస్టీ చెల్లించలేదు. బయటి వ్యక్తులను తెచ్చి చెప్పి ఎన్ని అవకతవకలు చేయాలో అన్నింటినీ చేశారు. ఇసుక తవ్వకాల కోసం నదుల్లో రోడ్లు వేసి ర్యాంపులు కట్టారు. తవ్వకాలు ఆపాలని ఎన్జీటీ చెప్పినా వినలేదు. దండా నాగేంద్ర అనే వ్యక్తి ఇసుక తవ్వకాలపై కోర్టుకు వెళ్లినందుకు అట్రాసిటీ కేసు పెట్టారు. నేను కూడా క్షేత్రస్థాయిలో ఎన్నో ఇసుక గుట్టలను చూపించాను. కడపలో రాయల్టీ పెంచడంతో ఆత్మహత్య చేసుకుని ఓ వ్యక్తం చనిపోయారు. ఇసుకలో టీడీపీ హయాంలో మొదట రూ.966 కోట్ల ఆదాయం నుండి రూ.2463 కోట్లకు పెరిగింది. కానీ వైసీపీ రూ.2072 కోట్ల నుండి రూ.3425 కోట్ల వద్దే ఆగిపోయింది. టీడీపీ హయాంలో నిలకడగా పెరుగుతూ వచ్చింది. టీడీపీ హయాంలో గ్రోత్ రేట్ 150 శాతం ఉంటే..వైసీపీ హయాంలో 40 శాతం మాత్రమే ఉంది. సీఏజీర్ 24 శాతం పెరిగితే వైసీపీ హయాంలో 7 శాతం మాత్రమే పెరిగింది. ఇదంతా అవినీతి, దోపిడీ చేయడం వల్లే. అటవీ, మైనింగ్ శాఖలు ఒక వ్యక్తికే ఇచ్చారు. రాష్ట్రంలో గత ఐదేళ్ల పాటు జరిగిన ఇసుక తవ్వకాలపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోంది. ఐదేళ్లు ఇష్టానుసారంగా దోచేశారు. ఇసుక అక్రమ తవ్వకాలపై తప్పుకుండా చర్యలు తీసుకుంటాం. పాత డాక్యుమెంట్లు పెట్టి ఇసుక తవ్వకాలు జరగలేదని కోర్టుకు సమర్పించారు.

క్వార్ట్జ్, సిలికాశాండ్ లీజు దారులను బెదిరించి అక్రమాలు
నెల్లూరు జిల్లాలో సిలికా శాండ్ దోచేశారు. లీజ్ ఓనర్లను బెదిరించి వైసీపీ నేతలు చెప్పిన రేటుకే...వారికే అమ్మేలా చేసుకున్నారు. శ్రీకాకుళంలో రూ.215 కోట్లు గ్రానైట్ పై ఫైన్లు వేశారు. క్వార్ట్జ్, లేటరైట్ ను దోచేశారు. సొంత సిమెంట్ ఫ్యాక్టరీలకే లేటరైట్ సప్లై చేసుకున్నారు. ప్రకాశం జిల్లా 155 క్వారీలపై దాడులు చేశారు...వారిలో కొంతమంది దారికి రాగా 23 మందిపై రూ.614 కోట్లు ఫైన్లు వేశారు. చిత్తూరు జిల్లాలో రూ.248 కోట్లు ఫైన్లు వేశారు. పెద్దిరెడ్డి వారి మనుషులకు, కావాల్సిన వారికి ఇష్టానుసారంగా లీజుకు అప్పగించారు. కుప్పంలో కూడా గ్రానైట్ దోచేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటానికి కూడా అవస్థలు పడ్డాం. ద్రవిడ యూనివర్సిటీలో కూడా అక్రమ మైనింగ్ కు పాల్పడ్డారు. అక్రమ మైనింగ్ కు వ్యతిరేకంగా పోరాడిన మా నేతలపై కేసులు పెట్టారు. ఈ సంపదంతా ప్రజలది...దీన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంది. మెటల్ క్వారీలు కూడా బలవంతంగా లాక్కున్నారు. ఇకపై ఎవరి క్వారీలు వారే నిర్వహించుకోండి.. మా ప్రభుత్వం అండగా ఉంటుంది.

పోలవరం కుడి కాలువను తవ్వే రూ.800 కోట్ల విలువ చేసే మట్టి తరలింపు
పోలవరం కుడి కాల్వను తవ్వేసి రూ.800కోట్ల విలువ చేసే మట్టిన తరలించారు. వరదలొస్తే కాల్వలు ఎలా తట్టుకోగలుగుతాయి.? అమరావతిలో రోడ్లను తవ్వకుపోయారు. ఎర్రచందనం అక్రమ రవాణా కోసం అడవుల్లో విధుల్లో ఉన్న సిబ్బందిని కూడా తగ్గించేశారు. మా హయాంలో 6 వేల మెట్రిక్ టన్నుల ఎర్రచందనాన్ని విక్రయించాం..కానీ వైసీపీ 836 మెట్రిక్ టన్నుల ఎర్రచందనాన్ని మాత్రమే విక్రయించింది. ఏ విధంగా దోచుకున్నారో చూడాలి. స్మగ్లించ్ చేసిన ఎర్రచందనాన్ని చైనా, ఇతర దేశాలకు పంపించారు. స్మగ్లింగ్ తో వచ్చిన ఆదాయంతో రాజకీయాల్లోకి వచ్చారు. స్మగ్లర్ ను తెచ్చి చిత్తూరు ఎమ్మెల్యేగా పోటీ చేయించారు. వైసీపీ ప్రభుత్వంలో రూ.441 కోట్ల ఆదాయం మాత్రమే ఎర్రచందనాన్ని విక్రయించడం వల్ల వచ్చింది...మా హయాంలో రూ.1623 కోట్ల ఆదాయం వచ్చింది. స్మగ్లింగ్ సమాజానికే చాలా ప్రమాదం. పుంగనూరు, చిత్తూరు, పల్నాడు ప్రాంతాల్లో అడవులను పెద్ద ఎత్తున ధ్వంసం చేశారు. కర్నూలు జిల్లాలో బ్రహ్మంగారు కాలజ్ఞానం రాసిన రవ్వల కొండను తవ్వేశారు. విశాఖలో రుషికొండను తవ్వేసి ప్యాలెస్ కట్టారు. ఇది ఎందుకు కట్టారు అంటే పీఎం వచ్చినప్పుడు ఉండటానికి అని కబుర్లు చెప్పారు. 500 కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టారు. దాన్ని ఏం చేయాలో నాకు కూడా అర్థం కావడం లేదు. ప్రజలకు సేవకులుగానే ఉండాలి తప్ప...రాజులుగా ఉండకూడదు. స్వేచ్ఛగా ఎవరి వ్యాపారం వారు చేసుకునే వాతావరణం కల్పిస్తాం. ప్రజాస్వామ్యంలో గత పాలకులు ఉండాల్సిన అవసరం ఉండకూడదు. దోపిడీ జరిగిందని ప్రజలు చెప్తే వారిపై దాడులు చేశారు...వార్తలు రాసిన మీడియాను బెదిరించారు. దొంగలకు తాళాలు ఇచ్చి దోచుకునేలా చేశారు.

వైసీపీ భూ కబ్జాలపై టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు
భూ కబ్జాలపై టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తాం. మా దృష్టికి తీసుకొచ్చిన ఫిర్యాదులపై విచారణ చేసి బాధితులకు అప్పగిస్తాం. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టను. రెవెన్యూ వచ్చే శాఖల్లో బయట నుండి తీసుకొచ్చినవారిని పెట్టుకున్నారు. పేదలకు ఉచితంగా ఇంటి జాగా ఇస్తున్నామని చెప్పి పేదల పేరుతో భూములు కొట్టేశారు. ఆకాశమే హద్దుగా వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారు. రేషన్ బియ్యంలో కూడా లెక్కలేనన్ని అక్రమాలకు పాల్పడ్డారు. ఒకే కుటుంబంలో ఉన్న వ్యక్తికే పౌరసరఫరాల శాఖ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ పదవుల్లో ఉన్నారు. భూముల రీ సర్వే జరిగిన చోట అవకతవకలు జరిగి ఉంటే సరిచేస్తాం. గతంలో హద్దులకు సంబంధించిన సమస్య ఉంటే వారి ముందే సమస్యలు పరిష్కరించాం. కానీ గత ప్రభుత్వం కేవలం హద్దు రాళ్లపై బొమ్మలు వేసుకోవడానికి మాత్రమే భూ సర్వే తెచ్చారు. ఈ భూ సర్వేను నిలిపేస్తాం. వైసీపీ ప్రభుత్వ దోపిడీపై ప్రజల్లో చర్చ జరగాలి. వైసీపీ తప్పిదాలను ప్రజల ముందు పెట్టి వారి అనుమతితోనే చర్యలు తీసుకుంటాం.

ఒకటికి మూడు సార్లు చెప్పా...ఈ సారి ఇక షాక్ ట్రీట్మెంటే
అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడ జరిగినా ఊరుకునేది లేదు. గంజాయి మత్తు, ఇష్టానుసారంగా నేరాలు, అత్యాచారాలు చేస్తే ఊరుకనేది లేదు. ఒకటికి మూడు సార్లు హెచ్చరించా...ఈ సారి అఘాయిత్యాలు జరిగితే ఏం జరుగుతుందో కఠినంగా వ్యవహరించి చూపిస్తా. ముచ్చుమర్రి, విజయనగరంలో జరిగిన ఘటనలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి. ముచ్చుమర్రి బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు, విజయనగరం చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షలు ప్రభుత్వం నుండి పరిహారం అందిస్తాం. మైనర్లు కూడా అత్యాచారాలకు పాల్పడుతున్నారు. చిన్నారులపై అత్యాచారలకు పాల్పడుతున్నారంటే వ్యవస్థ ఏ విధంగా భ్రష్టు పట్టిందో అర్థమవుతోంది. చర్యల్లేక ఉన్మాదులు మాదిగా తయారవయ్యారు. ఈ దష్పరిణామాలకు గత ప్రభుత్వ అలసత్వమే కారణం. ముచ్చుమర్రి, విజయనగరం ఘటనలపై స్పెషల్ కోర్టు ఏర్పాటు చేస్తాం. అసాంఘిక కార్యక్రమాలకు ఈ సారి షాక్ ట్రీట్మెంట్ ఉంటుంది." అని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.

**అందరికీ ఆరోగ్య దినోత్సవ శుభాకాంక్షలు**

**గుర్తుంచుకోవలసిన ముఖ్యమైన విషయాలు:**

1. BP : 120/80
2. పల్స్: 70 - 100
3. ఉష్ణోగ్రత: 36.8 - 37
4. శ్వాస: 12-16
5. హిమోగ్లోబిన్: మగ -13.50-18 స్త్రీ - 11.50 - 16
6. కొలెస్ట్రాల్: 130 - 200
7. పొటాషియం: 3.50 - 5
8. సోడియం: 135 - 145
9. ట్రైగ్లిజరైడ్స్: 220
10. శరీరంలో రక్తం మొత్తం: PCV 30-40%
11. చక్కెర స్థాయి: పిల్లలకు (70-130) పెద్దలు: 70 - 115
12. ఐరన్: 8-15 మి.గ్రా
13. తెల్ల రక్త కణాలు %ఔదీజ: 4000 - 11000 %
14. ప్లేట్‌లెట్స్: 1,50,000 - 4,00,000
15. ఎర్ర రక్త కణాలు %=దీజ%: 4.50 - 6 మిలియన్లు.
16. కాల్షియం: 8.6 -10.3 mg/dL
17. విటమిన్ %ణ3: 20 - 50 ng/ml.
18. విటమిన్ %దీ12: 200 - 900 pg/ml.

% 40/50/60 సంవత్సరాల వయస్సు గల వృద్ధులకు ప్రత్యేక చిట్కాలు:

1- మొదటి సూచన: మీకు దాహం లేదా అవసరం లేకపోయినా అన్ని సమయాలలో నీరు త్రాగాలి, అతి పెద్ద ఆరోగ్య సమస్యలు మరియు వాటిలో ఎక్కువ భాగం శరీరంలో నీటి కొరత కారణంగా ఉంటాయి. రోజుకు కనీసం 2 లీటర్లు.

2- రెండవ సూచన: శరీరం నుండి సాధ్యమైనంత ఎక్కువ పని చేయండి, నడక, ఈత లేదా ఏదైనా క్రీడ వంటి శరీర కదలికలు ఉండాలి.

3-3వ చిట్కా: తక్కువ తినండి... ఎక్కువగా తినాలనే కోరికను విడనాడండి... ఎందుకంటే అది ఎప్పుడూ మంచిని తీసుకురాదు. మిమ్మల్ని మీరు కోల్పోకండి, కానీ పరిమాణాన్ని తగ్గించండి. ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా వాడండి.

4- నాల్గవ సూచన: ఖచ్చితంగా అవసరమైతే తప్ప వాహనాన్ని ఉ పయోగించవద్దు. మీరు కిరాణా సామాను తీసుకోవడానికి, ఎవరినైనా కలవడానికి లేదా ఏదైనా పని చేయడానికి ఎక్కడికైనా వెళు తున్నట్లయితే, మీ పాదాలపై నడవడానికి ప్రయత్నించండి. ఎలివేటర్లు, ఎస్కలేటర్లు ఉ పయోగించకుండా మెట్లు ఎక్కండి.

5- 5వ సూచన కోపాన్ని విడిచిపెట్టండి, చింతించడం మానేయండి, విషయాలను విస్మరించడానికి ప్రయత్నించండి. సమస్యాత్మక పరిస్థితులలో మునిగిపోకండి, అవి అన్ని ఆరోగ్యాన్ని పాడు చేస్తాయి మరియు ఆత్మ యొక్క కీర్తిని తీసివేస్తాయి. సానుకూల వ్యక్తులతో మాట్లాడండి మరియు వారి మాటలు వినండి.

6- ఆరవ సూచన ముందుగా, డబ్బుతో ఉన్న అనుబంధాన్ని వదులుకోండి
మీ చుట్టూ ఉన్న వ్యక్తులతో కనెక్ట్ అవ్వండి, నవ్వండి మరియు మాట్లాడండి! డబ్బు మనుగడ కోసం, డబ్బు కోసం జీవితం కాదు.

7. ఏడవ గమనిక మీ గురించి లేదా మీరు సాధించలేని దేని గురించి లేదా మీరు ఆశ్రయించలేని దాని గురించి చింతించకండి.
దానిని విస్మరించండి మరియు మరచిపోండి.

8- ఎనిమిదో నోటీసు డబ్బు, పదవి, పలుకుబడి, అధికారం, అందం, కులం మరియు ప్రభావంబీ
ఇవన్నీ అహాన్ని పెంచుతాయి. వినయం మనుషులను ప్రేమతో దగ్గర చేస్తుంది.

9- తొమ్మిదవ చిట్కా మీ జుట్టు తెల్లగా ఉంటే, అది జీవితాంతం అని కాదు. ఇది మంచి జీవితానికి నాంది. ఆశాజనకంగా ఉండండి,

జ్ఞాపకశక్తితో జీవించండి, ప్రయాణం చేయండి, ఆనందించండి. జ్ఞాపకాలను సృష్టించండి!

10- 10వ సూచనలు మీ చిన్నారులను ప్రేమ, సానుభూతి మరియు ఆప్యాయతతో కలవండి! వ్యంగ్యంగా ఏమీ అనకండి! మీ ముఖం మీద చిరునవ్వు ఉంచండి!
గతంలో ఎంత పెద్ద పదవిలో ఉన్నా, వర్తమానంలో దాన్ని మరచిపోయి అందరితో కలిసిపోండి!

# మెస్ చార్జీలు విడుదల చేస్తాం



**పెండింగ్ మెస్ చార్జీలు విడుదల చేస్తాం**

**వసతి గృహాల్లో ఖాళీలు త్వరలో భర్తీచేస్తాం**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**రాజధాని వార్తలు, అమరావతి:** సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాలకు పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని,వసతి గృహాల్లో ఖాళీలు భర్తీ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.వెలగపూడిలోని సచివాలయంలో మూడవ రోజు మంత్రి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎస్.ఎఫ్.ఐ విద్యార్ధి సంఘ నాయకులు,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు వివిధ వర్గాల ప్రజలు మంత్రిని కలిసి వినతి పత్రాలు అందించారు.

ఈ సందర్భంగా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు తమ సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.వైసీపీ 5 ఏళ్ల పాలనలో సాంఘిక సంక్షేమ శాఖ వ్యవస్థ అంద పాతాళంలోకి వెళ్లిపోయిందని, కనీసం తమకు వేతనాలు కూడా సరిగా ఇవ్వలేదన్నారు. సరిపడా ఉద్యోగులు లేక ప్రిన్సిపాళ్లకు అధనంగా ఇతర ప్రాంతాల్లో మరొక పాఠశాలకు ఇన్చార్జిగా నియమించడంతో పని భారంతో ఇబ్బందులు పడుతున్నామని, ఖాళీలు భర్తీ చేయాలని మంత్రిని కోరారు. గత ప్రభుత్వంలో కనీసం తమ సమస్యలు కూడా చెప్పుకునే వీలు ఉండేదని కాదని మంత్రికి తెలిపారు. ఈ సంధర్బంగా మంత్రి మాట్లాడుతూ....త్వరలో ఖాళీలు భర్తీచేస్తామని, సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలలకు, పూర్వ వైభవం తీసుకొస్తామని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి అన్నారు.

అనంతరం ఎస్.ఎఫ్.ఐ విద్యార్థులు మంత్రిని కలిసి వసతి గృహాల్లో మెస్ చార్జీలు పది నెలలుగా బకాయిలు ఉన్నాయని పెండింగ్ బకాయిలు విడుదల చేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, వసతి గృహాల్లో విద్యార్థినులకు ఉ చితంగా శానిటరీ ప్యాడ్స్ అందజేయాలని ప్రతి నెల మెడికల్ క్యాంపులు నిర్వహించాలని మంత్రిని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

పెండింగ్ బకాయిలు త్వరలో విడుదల చేస్తామని మా ప్రభుత్వంలో విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తామని విద్యార్థులకు ఏ లోటు లేకుండా చూస్తామనిమంత్రిఅన్నారు.

rajadhanivartalu.com

# అంతర్జాతీయ ప్రమాణాలతో జూ పార్కుల అభివృద్ధి



**పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన**

**అరుదైన జంతువుల దిగుమతి, ప్రదర్శనపై దృష్టి**

**కొత్త జూ పార్కుల ఏర్పాటుకు నివేదికలు రూపొందించండి**

**జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాముల్ని చేయండి**

**కార్పొరేట్ సంస్థలను ఆకర్షించేందుకు ఉప ముఖ్యమంత్రితో తేనీటి సేవనం(టీ విత్ డిప్యూటీ సీఎం) కార్యక్రమం**

**జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 14వ గవర్నింగ్ బాడీ సమావేశంలో ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్**

**రాజధాని వార్తలు, అమరావతి:** రాష్ట్రంలో జంతు ప్రదర్శనశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. విశాఖపట్నం, తిరుపతిల్లో ఉన్న జూ పార్కులకు ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలన్నారు. రాష్ట్రంలో నూతన జంతు ప్రదర్శనశాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. బుధవారం మంగళగిరిలోని తన నివాసంలో జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గవర్నింగ్ బాడీ 14వ సమావేశం జరిగింది.

సమావేశంలో రాష్ట్రంలో ఉన్న జూ పార్కుల నిర్వహణ, ఆదాయ వ్యయాల వివరాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అధికారులు వివరించారు. జూ పార్క్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గౌరవ ఛైర్మన్ హోదాలో రాష్ట్రంలో జూ పార్కులు, పర్యావరణహిత పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో జూ పార్కులను అభివృద్ధి చేయాలని, పర్యావరణహిత కార్యక్రమాలతో పర్యటకులను మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు.

జూ పార్కుల అభివృద్ధికి పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో నిధులు సమకూర్చడం, అరుదైన ఆకర్షణీయంగా ఉండే జంతువులను దిగుమతి చేసుకోవడం వంటి అంశాల మీద దృష్టి సారించాలని ఆదేశించారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా వన్యప్రాణుల సందర్శనతో చక్కటి అనుభూతులు (వైల్డ్ లైఫ్ ఎక్స్ పీరియన్స్) కలిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. జూ పార్కుల అభివృద్ధిలో కార్పొరేట్లను భాగస్వాముల్ని చేయాలని, పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో జూ పార్కులకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

పారిశ్రామికవేత్తలు వ్యక్తిగతంగా జంతువులను దత్తత తీసుకోవడం, అభివృద్ధికి దాతల సహకారం తీసుకోవడం వంటి కార్యచరణలు రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రమోట్ చేసేందుకు తిరుపతి, విశాఖ పర్యటనల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను జంతు ప్రదర్శనశాలల అభివృద్ధిలో పాలుపంచుకునేలా చేసేందుకు ఉపముఖ్యమంత్రితో తేనీటి సేవనం (టీ విత్ డిప్యూటీ సీఎం) అనే కార్యక్రమాన్ని రూపొందించాలని చెప్పారు.

రాష్ట్ర వ్యాప్తంగా కొత్త జంతు ప్రదర్శన శాలల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించి, జోన్ల వారిగా జూపార్కుల ఏర్పాటు అంశంపై నివేదిక రూపొందించాలన్నారు. పర్యాటకం, పర్యావరణహిత పర్యాటక అభివృద్ధికి సంబంధించిన నమూనాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేద్దామని చెప్పారు. సమావేశంలో అటవీశాఖ పీసీసీఎఫ్ (హెచ్.ఒ.ఎఫ్.ఎఫ్.) శ్రీ చిరంజీవి చౌదరి, పర్యాటక శాఖ కమిషనర్ శ్రీ కె. కన్నబాబు, అటవీ శాఖ ఉన్నతాధికారులు శ్రీ ఎ.కె.నాయక్, డాక్టర్ శాంతిప్రియ పాండే, శ్రీ శరవణన్, డాక్టర్ ఎస్.నాగేశ్వరరావు, శ్రీ శ్రీకాంతనాథ రెడ్డి, శ్రీ సి.సెల్వం, శ్రీమతి మంగమ్మ, శ్రీమతి ఎస్.నాగరాణి, ఎస్వీ యూనివర్సిటీ వెటరినరీ డిపార్ట్మెంట్ డీన్ డాక్టర్ కె. వీరబ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

BUY / SELL CAPITAL AMARAVATI CRDA LPS PLOTS - 9440662699

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యాచరణ పై చర్చా గోష్టి

**రాజధాని వార్తలు, అమరావతి:** జన చైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ గుంటూరులోని రామన్నపేట ఒకటవ లైన్ లో గల జన చైతన్య వేదిక హాలులో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కార్యాచరణ పై చర్చా గోష్టిని నిర్వహిస్తున్నట్లు జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రధాన వక్తగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పి.వి రమేష్ ఐఏయస్ రిటైర్డ్ ప్రసంగిస్తారు. డాక్టర్ పి.వి రమేష్ 35 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో, కేంద్ర ప్రభుత్వంలో మరియు వివిధ దేశాలలో కృషిచేసి ఆర్థిక విషయాలలో అపారమైన అనుభవాలను గ్రహించారని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షతన జరిగే చర్చా గోష్టిలో పౌర సంస్థల, ప్రజాసంఘాల నేతలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కాముకులు అధిక సంఖ్యలో హాజరై చర్చా గోష్టిని జయప్రదం చేయాలని వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు.

BUY / SELL AP CAPITAL AMARAVATI CRDA PLOTS - 9440662699





https://vitap.ac.in



# 60 లక్షల మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం

**60 లక్షల మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం**

**ప్రకృతి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం**

**వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (%ఘ్రాజచీఖీ%) కు "గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యుమానిటీ" అవార్డు వచ్చిన సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక శాఖ, డెయిరీ డెవలప్మెంట్, మత్స్య శాఖల మంత్రివర్యులు.. శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు %ఘ్రాజచీఖీ% ప్రతినిధులకు, రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

రానున్న రోజుల్లో రాష్ట్రంలోని 60 లక్షల మందికి ఈ విధానం చేరువ చేయాలన్న సంకల్పంతోనే కాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాలు కూడా స్ఫూర్తి పొందాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న %ఘ్రాజచీఖీ% కార్యక్రమానికి (ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం) 2024 వ సంవత్సరానికి ప్రతిష్టాత్మక "గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యుమానిటి" అవార్డు దక్కడం చాలా ఆనందంగా ఉందని అన్నారు..

కేవలం పరిమిత సంఖ్యలో అవార్డు దక్కించుకొన్న వ్యక్తులు, సంస్థలలో APCNF ఒకటి కావడం, దేశంలోనే ప్రప్రథమంగా %ఘ్రాజచీఖీ% ఈ అవార్డు చేజిక్కించుకోవడం గర్వకారణం.

APCNF చేస్తున్న కృషిని, పనితీరును గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక చేసినందుకు పోర్చుగల్ కు చెందిన "కలుస్ట్ గుల్బెంకియన్ ఫౌండేషన్" కు అవార్డు ప్రకటించిన జ్యూరీకి నాయకత్వం వహించిన జర్మనీ మాజీ ఫెడరల్ చాన్సలర్ ఏంజెలా మెర్కెల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రపంచవ్యాప్తంగా వచ్చిన 508 ఎంట్రీలలో APCNF ఎంపిక కావడం చెప్పుకోదగ్గ విషయం ప్రపంచంలో అత్యంత సంపన్న దాతృత్వ సంస్థలలో ఒకటైన పోర్చుగల్ కు చెందిన ప్రకటించిన ఉమ్మడి విజేత ల జాబితాలో %ఘ్రాజచీఖీ% కు చోటుదక్కడం విశేషం.

రైతుల సంక్షేమంతో పాటు క్లైమేట్ ఎమర్జెన్సీ ని దృష్టిలో ఉంచుకొని 2016 వ సంవత్సరంలో మేము APCNF ద్వారా ఆరంభించిన సరికొత్త ప్రకృతి వ్యవసాయ మోడెల్ కు గ్లోబల్ స్థాయి గుర్తింపు రావడం అత్యంత ఆనందంగా ఉందన్నారు.

APCNF తరపున ప్రకృతి వ్యవసాయ మార్గంలో ప్రయాణిస్తున్న 10 లక్షల మంది రైతుల ప్రతినిధిగా నాగేంద్రమ్మ ఈ అవార్డు అందుకోవడం మహిళా సాధికారతకు నిదర్శనం.

రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ పరిజ్ఞానాన్ని, ఆధునిక సైన్స్ ను కలగలిపి దేశ, రాష్ట్ర నూతన ఆవిష్కరణలతో మహిళా సంఘాలు, రైతు శిక్షకులు, ప్రభుత్వ సంస్థల సహకారంతో ప్రకృతి వ్యవసాయాన్ని రైతుల వద్దకు తీసుకువెళుతోంది.

రైతులకు మెరుగైన జీవనోపాదులు కల్పించడంతో పాటు, వాతావరణంలో మార్పులు తీసుకు రావడం ,సమాజానికి ఆరోగ్యకర పౌష్టికాహారం అందించడం మరియు భూమి ఆరోగ్యం మెరుగుపర్చడంలో APCNF అనుసరిస్తున్న విధానం ఓ ప్రత్యేకత సంతరించుకొంది.

దక్షిణ భూభాగంలోని అనేక దేశాలనుంచి ప్రకృతి వ్యవసాయం అమలు చేయాలని మంచి డిమాండ్ వస్తోంది. ఆయా దేశాలలో ప్రకృతి వ్యవసాయ పరివర్తన క్రమంలో మేము మా మద్దతు అందించేందుకు సిద్ధంగా ఉన్నాము. బయటి దేశాల నుంచి వస్తున్న డిమాండ్ ను మరియు భూమి పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని మా వంతు బాధ్యతగా ఈ అవార్డు కింద ప్రకటించిన 3,30,000 యూరోలను(రూ.3 కోట్లు) %ఘ్రాజచీఖీ% గ్లోబల్ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ కార్యక్రమ విస్తరణకు వినియోగించడం జరుగుతుంది. ఈ అవార్డు ఇతర దేశాలలో %ఘ్రాజచీఖీ% కార్యక్రమాల విస్తరణకు ఎంతగానో దోహదం చేస్తుంది.

రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయ రైతులందరికీ కృతజ్ఞతలు. రైతులు తాము సంపాదించిన నైపుణ్యం ఇతర దేశాలలోని రైతులతో పంచుకొని ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కృషి చేయగలరని ఆశిస్తున్న.

ప్రభుత్వ మరియు ప్రజా సంఘాల భాగస్వామ్యంతో వాతావరణ సమతుల్యత, సరైన ఆహార వ్యవస్థల కోసం అట్టడుగు వర్గాలకు చెందిన రైతుల నాయకత్వంలో గ్లోబల్ స్థాయిలో జరుగుతున్న ఉద్యమాలు వేగవంతం కావడానికి ఈ గుర్తింపు ఊతం ఇస్తుంది.

APCNF చేస్తున్న కార్యక్రమాలు క్లైమేట్ ఎమర్జెన్సీ సమస్యను ఎదుర్కొనేందుకు అత్యంత శక్తివంతమైన పరిష్కారంగా పనిచేస్తాయి. గ్లోబల్ స్థాయి ప్రభుత్వ సంస్థలు, దాతృత్వ సంస్థలు మాతో చేతులు కలిపి మా ఈ బృహత్తర కార్యక్రమానికి సహకారం అందించవలసిందిగా కోరుతున్నాను.

2023-24 సమయంలో సాధించిన విజయాలు 10.37 లక్షలమంది రైతులు 5.01 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయాన్ని అభ్యసిస్తున్విజయాల

8.60 లక్షల మంది ర్కెతులు 3.80 లక్షల హెక్టార్ల లో PMDS (Pre-Monsoon Dry Sowing పద్ధతిని పాటించారు.

3.18 లక్షలమంది రైతులు 1.42 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో విత్తనం దశ నుంచి విత్తనం వరకు ప్రకృతి వ్యవసాయం ప్రోటోకాల్స్ ను అనుసరిస్తున్నారు.

3.45 లక్షల హెక్టార్లలో 7.19 లక్షలమంది ర్కెతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పూర్తిగా స్వీకరించడానికి పరివర్తన ప్రక్రియలో ఉన్నారు.

భూమి లేని నిరుపేద కుటుంబాలకు చెందిన రైతు కూలీలు 3.52 లక్షల పెరటి తోటలు సాగు చేస్తున్నారు. అందులో 74 వేల పెరటి తోటలు ఏడాది పొడవునా నిర్వహించబడుతున్నాయి.

అత్యున్నత శ్రేణి నమూనాలుగా రూపొందించిన 9370 ఏ గ్రేడ్ మోడల్స్, 4112 %ూువీ% మోడల్స్ రాష్ట్రవ్యాప్తంగా వ్యాపించి ఉన్నాయి.

2024 - 25 ప్రణాళిక
13 లక్షల మంది రైతులచే 6.64 లక్షల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం చేయించడం. అందులో 80 శాతం రైతులు పీఎండీఎస్ విధానం అనుసరించేలా చేయడం.

4 లక్షల మంది రైతులు ఎలాంటి రసాయనాలు వాడకుండా విత్తన దశ నుండి విత్తనం దశ వరకు పూర్తిస్థాయిలో 1.84 లక్షల హెక్టార్ల విస్తీర్ణం లో ప్రకృతి వ్యవసాయ ప్రోటోకాల్స్ ను అనుసరించేలా తయారు చేయడం.

నిరుపేద రైతుకూలీ కుటుంబాలచే 5.10 లక్షల పెరటి తోటలను పెంచడం, అందులో 1.09 లక్షల పెరటి తోటలు ఏడాది పొడవునా ఉండేలా చేయడం.

20 వేల '%ూ%' గ్రేడ్ మోడల్స్ మరియు 20 వేల %ూువీ% మోడల్స్ ను తయారు చేయడం.

3.18 లక్షల మంది రైతులకు ప్రకృతి వ్యవసాయ అభ్యాసకులుగా సర్టిఫికెట్లు జారీ చేయడం.

కింజరాపు అచ్చెన్నాయుడు
రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, డెయిరీ డెవలప్మెంట్, మత్స్య శాఖల మంత్రివర్యులు

**తిరుపతి జిల్లా నాయుడుపేట కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం నందు చికిత్స పొందుతున్న అతిసార కు గురైన డా. అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాల, నాయుడుపేట విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మరియు ఎమ్మెల్యే శ్రీమతి నెలవల విజయశ్రీ. వైద్యం అందిస్తున్న వివరాలను డిఎంహెచ్ఓ శ్రీహరి తదితర వైద్యాధికారులతో అడిగి కలెక్టర్తెలుసుకున్నారు.**

**మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాలతో పిడుగురాళ్ల లో శరవేగంగా జరుగుతున్న పారిశుధ్య పనులు**

**డ్రైన్ ల పూడిక తీత తో పాటు ఇళ్ల మధ్యలో ఉన్న ముళ్ళ కంపలు,చెత్తని తొలగిస్తున్న సిబ్బంది**

**డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో రెండుసార్లు పర్యటించిన పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ**

**మూడు రోజుల్లోగా మొత్తం పారిశుధ్యం మెరుగుపరచాలని ఆదేశాలు**

**మంత్రి ఆదేశాలతో పిడుగురాళ్ల తో పాటు సత్తెనపల్లి,నరసరావుపేట,మాచర్ల, వినుకొండ మున్సిపాలిటీ సిబ్బంది తో పనులు చేయిస్తున్న అధికారులు**

**పారిశుధ్య పనుల్లో పాల్గొన్న 300 మందికి పైగా కార్మికులు,సిబ్బంది**

మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాలతో పిడుగురాళ్లలో పారిశుధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి...చుట్టుపక్కల మున్సిపాలిటీల నుంచి సైతం కార్మికులను తీసుకొచ్చి డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేయిస్తున్నారు అధికారులు.. వీలైనంత త్వరగా డయేరియా ను కట్టడి చేసేలా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది..
పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో డయేరియా నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది ప్రభుత్వం.. పిడుగురాళ్లలోని లెనిన్ నగర్, మారుతి నగర్ లో డయేరియా కేసులు నమోదవుతున్నాయి.. దీంతో స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ డయేరియా ప్రాంతాల్లో పర్యటించారు.
క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు మంత్రి.. ఇప్పటికే రెండుసార్లు ఆయా ప్రాంతాల్లో స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. తాగునీరు ఎక్కడ కలుషితమైందనే దానిపై దృష్టి సారించారు.. స్థానికంగా ఉన్న 10 బోర్లలో నీటిని పరీక్షలు చేయించారు. వీటిలో ఎనిమిది బోర్లలో నీటిలో నైట్రేట్ ఉన్నట్లు గుర్తించారు.... అయితే ఆయా బోర్లను గతంలోనే మూసివేశారు... అయినప్పటికీ కేసులు నమోదు కావడానికి గల కారణాలపై ఫోకస్ పెట్టారు..
క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా లేనిన్ నగర్,, మారుతి నగర్ లో పారిశుధ్య లోపం ఉన్నట్లు మంత్రి గుర్తించారు. దీంతో రెండు రోజుల్లోగా డ్రైన్లలో పూడిక తీత, మల్ల కంపలు పూర్తిగా తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు మంత్రి నారాయణ.మంత్రి ఆదేశాలతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు మొదలుపెట్టారు. పిడుగురాళ్ల మున్సిపాలిటీ సిబ్బందితో పాటు సత్తెనపల్లి, మాచర్ల, నరసరావు పేట, వినుకొండ మున్సిపాలిటీల నుంచి పారిశుద్ధ్య కార్మికులను రంగంలోకి దించారు. సుమారు 300 పైగా పారిశుధ్య కార్మికులు డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో శరవేగంగా పనులు చేస్తున్నారు. సోమవారం సాయంత్రానికల్లా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు చెబుతున్నారు. పిడుగురాళ్లలో డయేరియాను వీలైనంత త్వరగా అదుపులోకి తీసుకొచ్చాలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది. అయినప్పటికీ వర్షాకాలం కావడంతో ప్రజలంతా కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రభుత్వంసూచిస్తుంది.

## రాష్ట్ర ప్రభుత్వానికి అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్

**ఉండవల్లిలో సీఎం చంద్రబాబు చేతుల మీదగా ప్రభుత్వానికి అందజేత**

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి పర్వతనేని ఫౌండేషన్ తరపున అంబులెన్స్ ను అందజేశారు. పర్వతనేని ఫౌండేషన్ - లుగాంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్తంగా ఉండవల్లిలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ అంబులెన్స్ ను ప్రభుత్వానికి అందజేశారు. దివంగత టీడీపీ నేత కేంద్రమాజీ మంత్రి పర్వతనేని ఉపేంద్ర 88వ జయంతి సందర్భంగా పర్వతనేని ఫౌండేషన్ నుండి ఆయన తనయుడు పి.వివేక్ ఆనంద్ అంబులెన్స్ ను అందించారు. క్రిటికల్ కేర్ వైద్యంలో ఈ అంబులెన్స్ కీలకంగా పని చేస్తుందని ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అంబులెన్స్ అందించిన పర్వతనేని ఫౌండేషన్ సెక్రటరీ, కేంద్ర మాజీ మంత్రి ఉపేంద్ర కుమారుడు వివేక్ ఆనంద్ ను సీఎం చంద్రబాబు అభినందించారు.
తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో జనరల్ సెక్రటరీగా పని చేసిన పర్వతనేని ఉపేంద్రతో తన అనుబంధాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్వతనేని ఉపేంద్ర కుటుంబ సభ్యులు, లుగాంగ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మచిలీపట్నానికి మహర్దశ

మచిలీపట్నానికి మహర్దశ రాబోతుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారి శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని జవ్వారిపేట పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.
ఒకవైపున జోరుగా వర్షం కురుస్తున్న మరోవైపు అర్జీలు ఇచ్చేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ అద్భుతంగా ముందుకు సాగుతూ ఉందన్నారు.
మచిలీపట్నానికి మహర్దశ రాబోతుందని ఇందులో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 58 కోట్ల రూపాయల వ్యయంతో అమృత్ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు.
అలాగే బీపీసీఎల్ ఆయిల్ రిఫైనరీ 60 నుంచి 70 వేల కోట్ల రూపాయల వ్యయంతో నెలకొల్పడం జరుగుతుందని ఇందుకోసం బిపిసిఎల్ ప్రతినిధులు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి సుముఖతను వ్యక్తం చేశారన్నారు.
మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి కేంద్రం నుండి పథకాలు, నిధులు తీసుకురావడానికి అనేక విధాలుగా కృషి చేస్తున్నారని ప్రశంసించారు.

రాబోయే 2, 3 సంవత్సరాల్లో పెద్ద ఎత్తున మౌలిక వసతులు కల్పనకు, పరిశ్రమలు నెలకొల్పుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మొదటిసారి పింఛన్ ను 3000 రూపాయల నుండి 4000 రూపాయలకు పెంచి పింఛన్దారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు.
నూరు శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు 15,000 రూపాయలు, మిగిలిన దివ్యాంగులకు 3 వేల నుండి 6000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు.

అలాగే అత్యవసరంగా నిర్మాణ రంగానికి సంబంధించి పేదవారు ఇల్లు కట్టుకునేందుకు ఉపయోగపడే విధంగా ఉచిత ఇసుక పాలసీని తీసుకురావడం జరిగిందని, ఆ ప్రకారం కేవలం రవాణా, లోడింగ్ చార్జీలు కట్టుకుంటే ఉచితంగా ఇసుకను పేదలందరూ పొందే అవకాశం కల్పించామన్నారు.
డీఎస్సీ విద్యార్థులు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారని, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో దాదాపు 16,500 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించడం జరిగిందన్నారు.
గతంలో తమ ప్రభుత్వం లో ఉన్న అన్న క్యాంటీన్లలో 5 రూపాయలకే అన్నం పెట్టి పేదల కడుపు నింపడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం మూసేసిన అన్నా క్యాంటీన్లను వచ్చే ఆగస్టు మాసంలో తిరిగి ప్రారంభిస్తున్నామన్నారు.
గత ప్రభుత్వం సరిగా నీటి యాజమాన్యం చేయక పులిచింతలలో నీరు లేక కృష్ణ డెల్టాను ఎడారి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.
పులిచింతల ప్రాజెక్టో 30 నుంచి 40 టీఎంసీల నీరు నిలువ చేసుకోకుండా వచ్చిన వర్షపు నీటిని సముద్రంలోకి వదిలేసారని, ప్రస్తుతం అర టీఎంసీ కూడా నీరు లేదని దీంతో సాగునీటికీ, తాగునీటికి ఇబ్బంది ఏర్పడిందన్నారు.
ఆనాడు తాము నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా నీటిని వదలాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయగా ఆయన అందుకు అంగీకరించి పట్టిసీమ నుండి ప్రకాశం బ్యారేజ్ కి నీళ్లు వదలడం జరిగిందన్నారు. అక్కడి నుండి ఇవాళ తరకటూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో నీళ్లు నింపుకోవడం జరుగుతోందన్నారు.

## ఏపీలో తాలిబన్ల తరహా పాలన

అంతులేని 'పచ్చ' అరాచకాలు..

వైయస్ఆర్సీపీ శ్రేణులపై కొనసాగుతున్న దాడులు

తాడేపల్లి: ఏపీలో తాలిబన్ల తరహా పాలన సాగుతోంది. ప్రత్యర్థి పార్టీ నేతలు, కార్యకర్తలపై దాడులు ఆగడం లేదు. హత్యలు, ఆస్తుల విధ్వంసాలు నిత్యం కొనసాగుతున్నాయి. 'రెడ్ బుక్' రాజ్యాంగం అమలుపై ప్రజాస్వామ్యవాదుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చివరికి మాజీ సీఎం, సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లపైనా తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు హెచ్చరించినా పోలీసులు పట్టించుకోవడం లేదు. కూటమి ప్రభుత్వ ఉన్మాదంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా పచ్చమూకల దాడులు
ఎన్నికల ఫలితాలు వెలువడి నెలదాటినా రాష్ట్రంలో టీడీపీ శ్రేణుల అరాచకాలకు అంతులేకుండాపోతోంది. పచ్చమూకల దాడులతో రాష్ట్రం అట్టుడుకుతున్నా ప్రభుత్వ పెద్దలకు, పోలీసులకు పట్టడంలేదు. సాక్షాత్తు సీఎం చంద్రబాబు కూడా స్పందించకపోవడంపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నా ఆయనలో చలనంలేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అయితే పరిస్థితి మరీ దారుణంగా ఉంది. పుంగనూరు, కుప్పంలో టీడీపీ శ్రేణులు ఏం చేసినా చూసీచూడనట్లు వ్యవహరించాలని మౌఖిక ఆదేశాలిచ్చారంటూ పోలీసు వర్గాల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతుండడం ఇక్కడి తీవ్రతకు అద్దంపడుతోంది.

పైగా.. పత్రికల వారికి సమాచారం ఇస్తున్నారన్న నెపంతో మళ్లీమళ్లీ దాడులకు తెగబడుతూ వికృతానందం పొందుతున్నారు. అలాగే, ఈ ఘటనలకు ప్రచారం కల్పిస్తున్నారంటూ విలేకరులను సైతం వారి ఇళ్లకు వెళ్లి బెదిరిస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా వైయస్ఆర్సీపీ శ్రేణులే లక్ష్యంగా కూటమి మూకలు చెలరేగిపోతున్నాయి. ఫలితంగా.. ప్రతిరోజూ నలుగురైదుగురు తీవ్రంగా గాయపడుతున్నారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందలేని దుస్థితిలో బాధితులున్నారు.

వైయస్ఆర్సీపీకి ఓటేశారని పది కుటుంబాలపై పగ..
పుంగనూరు నియోజకవర్గం సోమల మండల పరిధిలో నంజంపేట కమ్మపల్లి గ్రామంలో వైయస్ఆర్సీపీకి ఓటేశారని ఓ పది కుటుంబాలను రెండు వారాలుగా నిర్బంధించి దాడులకు పాల్పడుతూ తీవ్రంగా వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ అరాచకాలు భరించలేక టీడీపీ కార్యకర్తే ఒకరు మీడియాకు వీడియోలు, ఫొటోలతో సమాచారం ఇస్తుంటే.. అవి కూడా వైఎస్సార్సీపీ వాళ్లే పంపుతున్నారంటూ తిరిగి ఆ పది కుటుంబాల వారిని చిత్రహింసలకు గురిచేస్తున్నారు.

దీంతో.. వీరిలో ఒకటైన సుబ్రమణ్యంరెడ్డి కుటుంబం అడవిలోకి వెళ్లి తలదాచుకుంది. వీరి ఆచూకీ కోసం మిగిలిన కుటుంబాలను నానా రకాలుగా వేధిస్తున్నారు. టీడీపీ వారికి అనుకూలంగా పేపర్లపై సంతకాలు పెట్టి, కాళ్లు పట్టించుకుని క్షమించమని వేడుకుంటే ఊర్లో బతకటానికి అవకాశమిస్తామని చెబుతున్నట్లు తెలిసింది. బాధితులు గత్యంతరంలేక.. చిత్రహింసలు భరించలేక వారు చెప్పినట్లు చేసినట్లు సమాచారం. మరోవైపు.. సుబ్రమణ్యంరెడ్డి కుటుంబం గ్రామంలోకి వస్తే నిర్బంధించి చిత్రహింసలకు గురిచేయాలని భావించిన టీడీపీ శ్రేణులు వారిపై దుష్ప్రచారానికి తెరతీశారు. ఆ కుటుంబం గ్రామంలో అప్పులుచేసి పరారైందని.. వారిని అప్పజెప్పిన వారికి రూ.50 వేలు బహుమతి ఇస్తామని దంపతుల ఫొటో పెట్టి సోషల్ మీడియా ద్వారా వైరల్ చేస్తున్నారు.

పాలు కొనుగోళ్లు బంద్.. పొలంలోనే టమాటా పంట..
ఇక వైయస్ఆర్సీపీకి ఓట్లేసిన ఆ పది కుటుంబాల పంట దిగుబడులను విక్రయించకుండా కూడా టీడీపీ మూకలు అడ్డుకున్నాయి. దీంతో సుమారు 12 ఎకరాల్లోని టమాటా పంట ఎందుకూ పనికిరాకుండా పోయింది. అలాగే, ఆ కుటుంబాల వారి పాలు కూడా గ్రామంలో ఎవ్వరూ కొనుగోలు చేయటానికి వీల్లేదని హుకుం జారీచేసినట్లు తెలిసింది. అదే విధంగా.. కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం సింగసముద్రానికి చెందిన అశోక్ వైయస్ఆర్సీపీకి ఓటేశాడని అతనిపై తప్పుడు కేసు పెట్టించారు. పోలీసులు అశోక్ని రోజూ స్టేషన్కి పిలిపించుకుని టీడీపీ నేతల తిట్ల దండకం అనంతరం పొద్దుపోయాక విడిచిపెడుతున్నారు. ఈ నేపథ్యంలో.. బుధవారం రాత్రి ఇంటికి చేరుకున్న అశోక్తోపాటు అతని కుటుంబంలోని వారందరిపైనా స్థానిక టీడీపీ వర్గీయులు దాడికి తెగబడ్డారు.

వృద్ధులని కనికరించకుండా ఇళ్లకు తాళాలు..
అలాగే, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం మిట్టమీద కండ్రిగలో వైయస్ఆర్సీపీకి ఓటేశారని 11 కుటుంబాలపైనా టీడీపీ శ్రేణులు కక్షగట్టారు. వారి నివాసాలు అక్రమమంటూ ఇళ్లకు తాళాలువేశారు. లోపల అనారోగ్యంతో బాధపడుతున్న వృద్ధులున్నారని కూడా కనికరించలేదు. దీంతో వారు భయంతో కేకలు వేయడంతో స్థానికులు తాళాలు పగులగొట్టి వారిని రక్షించారు. టీడీపీ నేతలకు స్థానిక వీఆర్వో అండగా నిలిచినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. పట్టాలున్నా తమపై కావాలనే కక్ష సాధిస్తున్నారని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు.

సర్పంచ్ సహా అజ్ఞాతంలో మరో 70 కుటుంబాలు..
ఇదిలా ఉంటే.. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రూరల్ మండలం ఎంపేడు సర్పంచ్ కొండయ్య ఉంటున్న ఈశ్వరయ్య కాలనీలో వైయస్ఆర్సీపీకి ఓటేసిన కుటుంబాల ఇళ్లలోకి టీడీపీ నేతలు చొరబడి చిన్నాపెద్దా తేడాలేకుండా బరితెగించి దాడులు చేశారు. గతనెల 11, 12, 28 తేదీల్లో జరిగిన దౌర్జన్యాలు, దాడులతో ఈశ్వరయ్య కాలనీకి చెందిన సర్పంచ్ కొండయ్య కుటుంబంతో పాటు మరో 70 గిరిజన కుటుంబాలు ఊరొదిలి వెళ్లిపోయాయి.

వీరంతా ఎక్కడున్నారో ఇంతవరకు ఆచూకీ లేదు. ఇంకా అనేకమంది వైయస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలు టీడీపీ శ్రేణుల హెచ్చరికలతో అజ్ఞాతంలోనే ఉన్నారు. ఊర్లోకి వస్తే గంజాయి, సారా కేసులుపెట్టి జైల్లో పెడతామని హెచ్చరిస్తున్నట్లు సమాచారం. జిల్లాలో ఇలా ప్రతిరోజూ దాడులు జరుగుతున్నా పోలీసులు మొక్కుబడిగా కేసులు నమోదు చేస్తున్నారు. ఈశ్వరయ్య కాలనీ ఘటనపై ఎటువంటి కేసు నమోదు చేయలేదు. పైగా.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 200కు పైగా దాడులు జరిగితే నమోదైన కేసులు మాత్రం 22 మాత్రమే.
===

**'రెడ్ బుక్ని కాదు.. మేనిఫెస్టో అమలు చేయండి' - మాజీ మంత్రి అంబటి రాంబాబు**

తాడేపల్లి: ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోకుండా ప్రత్యర్థి వైయస్ఆర్సీపీ శ్రేణులపై దాడులే లక్ష్యంగా పని చేస్తున్న ఏపీలోని చంద్రబాబు ప్రభుత్వంపై మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. ప్రజా సంక్షేమంలో భాగమైన మేనిఫెస్టోలోని అంశాలను వదిలేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన తనయుడు, మంత్రి నారా లోకేష్లు.. కేవలం రెడ్ బుక్పైనే దృష్టి పెట్టినట్లు ఉన్నారని అంబటి ఎద్దేవా చేశారు. 'రెడ్ బుక్ని కాదు, మేనిఫెస్టోని అమలు చేయండి అంటూ తన 'ఎక్స్' హ్యాండిల్ వేదికగా అంబటి రాంబాబు ట్వీట్ చేశారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call

## 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

# BUY / SELL CAPITAL AMARAVATI CRDA LPS PLOTS - 9440662699


### పతనమైన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకోవాలి

### - రిటైర్డ్ ఐఎయస్ అధికారి డాక్టర్ పి.వి.రమేష్

ఆంధ్రప్రదేశ్ లో గత ఐదు సంవత్సరాల కాలంలో ఆర్థిక వ్యవస్థ పతనమైందని, 14 లక్షల కోట్లకు అప్పులు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ డాక్టర్ పి.వి. రమేష్ పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన గుంటూరులో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కార్యాచరణ అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న డాక్టర్ పి.వి. రమేష్ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులపై ప్రతిరోజు 75 కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని మరో 175 కోట్ల రూపాయలు ప్రతిరోజు అప్పులు చేసే దుస్థితికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దిగజారిందన్నారు. రాష్ట్ర విభజన ద్వారా తీవ్రంగా నష్టపోయామని తెలిపారు. గత ప్రభుత్వం చట్టబద్ధ దోపిడీ చేస్తూ మోసపూరిత వ్యాపార సంస్థగా మారిందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలో 80 శాతం ఉద్యోగులకు ఎలాంటి పని ఉండటం లేదన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలు ప్రజలను కులాల ప్రాతిపదికగా విభజించి ఓట్లు పొందాలని భావిస్తున్నాయన్నారు. వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో ఉత్పాదకతను పెంచి, దళారి వ్యవస్థను తొలగించాలన్నారు. ఇంగ్లాండ్ లో అమలవుతున్న వైద్య విధానం మనదేశంలో కూడా అమలు చేస్తేనే పేదలకు మంచి వైద్యం లభిస్తుందన్నారు. మట్టి, ఇసుక, మైనింగ్ లాంటి సహజ వనరులను గత పాలకులు దోచుకుని అవినీతిని తారా స్థాయికి తీసుకుని వెళ్ళినారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఒక్క శాతం జనాభా చేతిలో 44 శాతం ఆస్తులు, 24 శాతం ఆదాయం కలిగి ఉన్నారని, అట్టడుగు ఉన్న 50శాతం ప్రజలు కేవలం ఐదు శాతం ఆస్తులు కలిగి ఉన్నారని అన్నారు.ప్రజలలో కష్టపడే తత్వం,పని సంస్కృతిని, నైపుణ్యాలను పెంచాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రెండు వేల జనాభా ఉన్న గ్రామాలలో ప్రతి సంవత్సరం సచివాలయ సిబ్బంది,వాలంటీర్లకు 60 లక్షల రూపాయలు జీతాల రూపంలో చెల్లిస్తున్నారాని ఆయా గ్రామాలలో 60 లక్షల రూపాయల అభివృద్ధి పనులు కూడా జరగడం లేదన్నారు. రేషన్ బియ్యాన్ని 98 శాతం లబ్ధిదారులు ఉపయోగించుకోవడం లేదని కిలో బియ్యం ఏడు రూపాయలు నుండి పది రూపాయలు వరకు మద్య దళారీ లకు అమ్ముతూ అవినీతి పెరగడానికి దోహదపడుతుందన్నారు. ఈ పరిస్థితులలో మంచి నాణ్యత గల సన్న బియ్యం అందించాలని కోరారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ దేశ, విదేశాలలో అపారమైన అనుభవం కలిగి నీతి, నిజాయితీకి, నిబద్ధతకు మారుపేరుగా నిలిచిన రిటైర్డ్ ఐఎయస్ అధికారి డాక్టర్ పి.వి రమేష్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పి. రామచంద్ర రాజు, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్, మానవత సంస్థ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీనివాసరావు, మానవత చైర్మన్ పావులూరి రమేష్, ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ అబ్బరాజు రాజశేఖర్, ఎం. కోటేశ్వరరావు, ప్రవేట్ విద్యాసంస్థల ఉపాధ్యక్షులు మేకల రవీంద్రబాబు, మానవత పూర్వ కార్యదర్శి రమణబాబు, తదితరులు ప్రసంగించారు.







**ప్రముఖ** ఇంజనీర్ మాజీ కేంద్రమంత్రి కేఎల్ రావు జయంతి

జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ సాయంత్రం 5 గంటలకు గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో ప్రముఖ ఇంజనీర్, కేంద్ర మంత్రి, నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల రూపకర్త కె.యల్. రావు 122వ జన్మదినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. భారతదేశంలో నీటి పారుదల ప్రాజెక్టుల ద్వారా వ్యవసాయ రంగానికి అవిరళ కృషి జరిపిన మహనీయులు కె.ఎల్.రావు గారికి నివాళులు అర్పించడానికి హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్, శాసనమండలి సభ్యులు కె. యస్. లక్ష్మణరావు, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, మానవత చైర్మన్ పావులూరి రమేష్, పౌర సంస్థల నేతలు పాల్గొంటారు.

– వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2019/77985, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan